www.quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476
క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 185 | బుధవారం, మార్చి 27 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు
# 14 రోజుల రిమాండ్

**- కోర్టు ఆదేశాలతో తీహార్ జైలుకు తరలించిన పోలీసులు**

**న్యూఢిల్లీ, క్విక్ టుడే :** ఢిల్లీ లిక్కర్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఏప్రిల్ 9 వరకూ ఆమెకు రిమాండ్ విధించగా.. అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించారు. ఈ కేసులో కస్టడీ ముగియడంతో ఈడీ అధికారులు ఆమెను ఉదయం న్యాయస్థానం ఎదుట హాజరు పరిచారు. మళ్లీ తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఈడీ కోరగా అందుకు నిరాకరించిన న్యాయస్థానం కవితకు రిమాండ్ విధించింది. ఇప్పటికే రెండుసార్లు కస్టడీకి ఇచ్చామని.. మరోసారి ఇవ్వలేమని పేర్కొంటూ రిమాండ్ విధించింది. మరోవైపు, కవిత బెయిల్ పిటిషన్ పై ఉత్కంఠ కొనసాగుతోంది. తన పిల్లలకు పరీక్షలు ఉన్నందున మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత కోర్టును కోరారు. అయితే, దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఈడీ అధికారులు కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని.. పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నట్లు న్యాయస్థానానికి వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న కోర్టు.. బెయిల్ పిటిషన్ పై ఏప్రిల్ 1న విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. కవితను మళ్లీ తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ



అధికారులు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. 'కవిత సమాజంలో చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. సాక్ష్యాధారాలను ధ్వంసం చేసే అవకాశం ఉంది. దీని వల్ల దర్యాప్తునకు తీవ్ర విఘాతం కలుగుతుంది. లిక్కర్ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. కవిత పాత్రకు సంబంధించి లోతైన దర్యాప్తు చేస్తున్నాం. ఆర్థిక నేరాల దర్యాప్తు చాలా కఠినమైనది. పథకం ప్రకారమే ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. కవితను జ్యుడీషియల్ కస్టడీకి పంపాలి.' అని ఈడీ కోర్టుకు తెలిపింది. అయితే, ఇప్పటికే రెండుసార్లు కవితను కస్టడీకి ఇచ్చామని.. మరోసారి కుదరదని కోర్టు స్పష్టం చేసింది. కవితకు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది.

## వందరోజుల పాలనకు
# రెఫరెండం

**- రంగారెడ్డి నుంచే కాంగ్రెస్ ప్రచారం - చేవెళ్ల ముఖ్య నేతలతో సీఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్, క్విక్ టుడే :** పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు రాష్ట్ర ప్రభుత్వ వంద రోజుల పాలనకు రెఫరెండంగా ఉంటుందని ముఖ్యమంత్రి రేంవత్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ ముఖ్య నాయకులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డితో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ముఖ్యనాయకులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా నుంచే దేశ రాజకీయాలకు ప్రచార శంఖారావాన్ని పూరించబోతున్నట్టు రేవంత్‌రెడ్డి చెప్పారు. తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో జరిగే జనజాతర సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో కనీసం 14 పార్లమెంట్ స్థానాలు గెలవాలన్న పట్టుదలతో ఉన్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో అందరి అభిప్రాయాలు, సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక జరుగుతున్నట్టు స్పష్టం చేశారు. అధిష్ఠానం అన్ని రకాలుగా ఆలోచించిన తర్వాతనే చేవెళ్లకు రంజిత్‌రెడ్డి, మల్కాజిగిరికి సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్‌కు దానం నాగేందర్‌లను అభ్యర్థులుగా ప్రకటించిందని వివరించారు.



## రైతన్నల కోసం
# కేసీఆర్ పల్లెబాట

**- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పర్యటించే అవకాశం**



**హైదరాబాద్, క్విక్ టుడే :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను స్వయంగా తెలుసుకునేందుకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వారం రోజులుగా ఎండిన పంటపోలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు సంబంధించిన నివేదికను అధినేతకు అంద జేయడంతో పాటు.. స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించాలని అభ్యర్థించారు. అందుకు అనుగుణంగా స్పందించిన కేసీఆర్ తనను కలిసిన కంచర్ల బ్రదర్స్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నల్లగొండ మండలం ముషంపల్లితో పాటు ఆలేరు నియోజకవర్గ పరిధిలో పర్యటించాలని కేసీఆర్ నిర్ణయించారు. 10 ఏండ్లుగా ఎండిపోని పంట పొలాలు ఈ సారి ఎందుకు ఎండి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## హామీల అమలులో
# కాంగ్రెస్ మాట తప్పింది

**మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో హరీశ్ రావు**



**హైదరాబాద్, క్విక్ టుడే :** హామీల అమ లులో కాంగ్రెస్ మాట తప్పి ందన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. ఈ ఎన్నికల్లో మెదక్ మీద గులాబీ జెండా ఎగ రటం ఖాయం అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడారు .బీజేపీ అభ్యర్థి మంచోడు అయితే దుబ్బాకలో గెలవాలి కదా. పనితీరు బాగోలేదని 54 వేల ఓట్లతో ప్రభాకర్ రెడ్డిని గెలిపించారు. చింతా ప్రభాకర్ ను గెలిపించినట్లుగా, వెంకట్రామిరెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలి. ఎంతో మంచి మనిషి, పేద పిల్లల కోసం 100 కోట్లతో నిధి ఏర్పాటు చేయడం గొప్ప విషయం. రెండు లక్షల రుణమాఫీ అని మాట తప్పింది కాంగ్రెస్. రైతు బంధు అన్ని మాట తప్పింది.

## తెలంగాణ ఆర్టీసీలో
# 3000 ఉద్యోగాలు




**హైదరాబాద్, క్విక్ టుడే :** ఆర్‌టిసి త్వరలో మరో 200 కొత్త ఆర్‌టిసి బస్సులను ప్రారంభించనుంది. అలగే, లోక్ సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆర్‌టిసిలో 3 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జహీరాబాద్ పర్యటన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అవినీతి పునాదులపై నిర్మించిన బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన 100 రోజుల్లోనే కుప్పకూలిపోతుందని ఆయన విమర్శించారు. తెలంగాణలో నియంతృత్వానికి వ్యతిరేకం గా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలు, కులాలను గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవి త అరెస్ట్ బిఆర్ఎస్, బిజెపిల రాజకీయ ఎత్తుగడేనని ఆ యన ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## కడిగిన ముత్యంలా
# బయటికి వస్తా

**- మీడియాతో కవిత కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, క్విక్ టుడే :**
కోర్టుకు హాజరుపరిచిన సమయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఇది మనీలాండరింగ్ కేసు కాదు.. పొలిటికల్ లాండరింగ్ కేసు అని అని అన్నారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని చెప్పారు. తాత్కాలికంగా జైల్లో పెడతారు..మా ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీయలేరు అని అన్నారు. తప్పుడు కేసు, ఇది రాజకీయ కుట్ర అని చెప్పారు. మనీ లాండరింగ్ కేసు కాదిది, పొలిటికల్ లాండరింగ్ కేసు లా ఉందన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తి బీజేపీ లో చేరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో వ్యక్తి బీజేపీ కూటమి లో పోటీ చేస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న మూడో వ్యక్తి బీజేపీకి 50 కోట్ల విరాళాలు ఇచ్చారని తెలిపారు ఎమ్మెల్సీ కవిత.

## సికింద్రాబాద్‌లో దానం
# ఓటమి ఖాయం

**సికింద్రాబాద్ పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్**

**హైదరాబాద్, క్విక్ టుడే :** సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటమి ఖాయం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్‌కు పోటీ బీజేపీతోనే అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం) తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్




పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. పద్మారావు గౌడ్ హైదరాబాద్ నగరంలో ప్రతి ఒక్కరికి సుపరిచితులు. లష్కర్ (సికింద్రాబాద్) అంటేనే గుర్తుకు వచ్చేది.. కాబోయే లష్కర్ ఎంపీ పద్మారావు. 2002, ఫిబ్రవరి 14 నాడు టీఆర్ఎస్ కార్పొరేటర్‌గా పద్మారావు గెలిచారు. నాటి నుంచి నేటి వరకు పద్మారావు కేసీఆర్‌ను వెన్నంటి ఉన్నారు. పద్మారావును సికింద్రాబాద్ ఎంపీగా కేసీఆర్ ప్రకటించగానే నాకు 25 మేసేజ్‌లు వచ్చాయి. పద్మారావును ప్రకటించి బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకున్నారని మేసేజ్‌లో తెలిపారు. పద్మారావు పేరు వినగానే సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి కార్యకర్తకు, ప్రజలకు విశ్వాసం కలిగింది.

## తెలంగాణలో ముదిరిన
# ఎండలు

**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణ వ్యాప్తంగా ఎండలు ముదురుతున్నాయి. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు నిప్పులు చిమ్ముతున్నాయి. గత రెండు రోజు లుగా




ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే రెం డు నుంచి మూడు డిగ్రీలు అధికంగా రికార్డవుతున్నా యి. రాగల ఐదు రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉదయం వేళల్లో పొగమంచు వాతావరణం నెలకునే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 37, కనిష్టంగా 24డిగ్రీలు నమోదయ్యే అవకాశాలు న్నాయి. తరువాత 48గంటల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38డిగ్రీలకు పెరిగే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో కూడా సగటు ఉష్ణోగ్రతలు గరి ష్టంగా 38నుంచి 41డిగ్రీలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. రాష్ట్రంలో మంగళవారం ఉష్ణోగ్రతల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ కేంద్రం తెలిపింది.



# చుక్కలను తాకుతున్న విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, క్విక్ టుడే :** తెలంగాణలో విద్యుత్ అవసరం అనూహ్యంగా పెరుగుతోంది. వేసవి కారణంగా ఇళ్లలో కరెంట్ వినియోగం పెరిగింది. అలాగే యాసంగి పంటలు సాగులో ఉన్నందున కూడా విద్యుత్ వాడకం అధికంగా ఉంది. 24 గంటలు కరెంట్ సరఫరా కోసం రోజుకు రూ.40 కోట్లు వెచ్చించి తెలంగాణ డిస్కంలు అదనంగా భారత ఇంధన ఎక్స్ఛేంజ్(ఐఈఎక్స్)లో కరెంటును కొంటున్నాయి. ఒక్కోరోజు 8 కోట్ల యూని ట్లు అదనంగా కొంటేనే నిరంతర సరఫరా సాధ్యమవుతోంది. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ నెలలో ఆరు రోజులు 30 కోట్ల యూని ట్లకుపైగా వినియోగం నమోదవడం సరికొత్త రికార్డు. గతంలో అత్యధిక వినియోగం 2023 మార్చిలో 29.7 కోట్ల యూనిట్లుంటే ఈ ఏడాది మార్చి 7, 8, 12, 13, 14, 15 తేదీల్లో రోజుకు 30 కోట్ల యూనిట్లకుపైగా కరెంటు వినియోగమైంది. రాష్ట్ర చరిత్రలో అత్యధిక వినియోగం ఈ నెల 14న 30.85 కోట్ల యూనిట్లుగా నమోదైంది.

## ప్రతి ఒక్కరూ తప్పకుండా

# ఓటు వేయండి

### - నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపు








**నల్లగొండ జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మనదే అని, కుల, మత, లింగభేదం తేడా లేకుండా రాజ్యాంగం అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. ఓటు అనే ఆయుధం ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. పలాన వారికి వేయాలని ఎవరో చెప్తే మీరు ఓటు వేయొద్దని, మీ ఆత్మ సాక్షిగా నైతిక ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలో నైతిక ఓటింగ్ పై నాగార్జున కళాశాల మైదానం నుండి స్థానిక గడియారం సెంటర్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె స్థానిక గడియారం సెంటర్లో మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఈ ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన ఓటర్లకు, దివ్యాంగ ఓటర్లకు హెూమ్ ఓటింగ్ సదుపాయం కల్పించిందని, హెూమ్ ఓటింగ్ వేయాలనుకునే ఓటర్లు ఫామ్- 12 డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, లేదా సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీసులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్న ఈ 5 కే రన్ కు అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ నాగిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ పుల్లారావు, డిఎస్ డిఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు




**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రితం అన్నగారి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని దళిత ఉద్యమ నేత దళ్లిత ప్రజా సమాఖ్య అధ్యక్షులు సెవారత్న అవార్డు గ్రహిత మేడికొండ శాంసన్ జార్జ్ జనహృదయలలో ఆప్యాయత అనురాగాలు ఏరిగిన నేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలకు చెందిన వారికీ ఆశాజ్యోతిగా తోడుగా నిలుస్తు సహాయం చేస్తూ నిరు పేద ఎస్సి దళ్లిత గరీబ్ యువతకు ప్రేరణగా నిలుస్తు ఇలాంటి పుట్టినరోజులు అనేక పరియములు జరుపుకోవాలని కోరారు, ఆయురారోగ్యలాతో నిండు నూరేళ్లు సల్లగా ఉండాలని నిరు పేద ఎస్సి దళిత గారిబులను అణిచి వేత నుండి వచ్చి ప్రపంచ మేధావి అయిన. భారత రాజ్యంగా నిర్మాతయిన డా.బీ.ఆర్. అంబేద్కర్గారిని కోరిన దళిత ప్రజ సమాఖ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు మహేష్ కుర్రే.రత్నం ఎన్ సి సి అధ్యక్షులు మేడ్చల్ మల్కాజగిరి జిల్లా. ఎల్లిషా రత్న కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సిపిఐ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం



**బోడుప్పల్, క్విక్ టుడే :** మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హేమానగర్ శాఖ సమావేశం 2024, సిపిఐ పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం ఉప్పల కొమరయ్య అధ్యక్షతన జోరుగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొని నూతన సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ ఈ సభ్యతంను కార్మికులు, కర్షకులు, వివిధ రంగాలలో ప్రవేట్ సెక్టార్ లో పనిచేస్తున్న ఉద్యోగులు సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలబడి, పేదల కోసం పనిచేస్తుందని సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలపై నిలదీస్తుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి దండు రమేష్, యువజన నాయకుడు జి నాగరాజు, హేమానగర్ శాఖ సి.పి.ఐ పార్టీ సభ్యులు మామిళ్ళ అనిత, సురిగళ్ళ కవిత, అంతటి యాదమ్మ, సురిగల అండాలు, పురుగుల మల్లమ్మ, సిరిగల అంజమ్మ, పులిమామిడి మమత, బాసాని మంజుల, అంతటి యాదయ్య, పొనగానే అనిత, సామి, కొనగల రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భువనగిరి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాటూరి శ్రీనివాస్ గౌడ్




**యాదాద్రి -భువనగిరి, క్విక్ టుడే :.**
భువనగిరి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్ ఛాంబర్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ ఈ.రవి కిరణ్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపీని కలిసిన రాచకొండ మీడియా క్లబ్( ఫౌండర్) అధ్యక్షులు మాటూరి శ్రీనివాస్ గౌడ్, ఘట్కేసర్ మీడియా క్లబ్ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ మరియు సీనియర్ పాత్రికేయులు కాజా మోహినిద్దిన్ పాల్గొన్నారు.

## జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డు అందజేత




**గద్వాల్ , క్విక్ టుడే :** రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ ను గద్వాల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శశికళ, డిప్యూటి డి ఎమ్ హెచ్ ఓ మరియు టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ అయిన డాక్టర్ సిద్దప్ప జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ ను అందజేశారు. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోనీ వైద్య ఆరోగ్య శాఖలో జరిగిన క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో జయప్రకాశ్ కు ప్రశంసాపత్రం ను అందజేశారు. జయప్రకాశ్ కు ఉత్తమ అవార్డ్ రావడం పట్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, రామకృష్ణ, హెలెన్, రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369



PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775



PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# శ్రీ సుసేన్ దత్ మఠాన్ని సందర్శించిన గోవా సీఎం..



**హైదరాబాద్ :**గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర గోవా జిల్లా బిచోలిమ్ తాలూకాలోని హటుర్లీ గ్రామంలోగల శ్రీ సుసేన్ దత్త మఠాన్ని సందర్శించారు. తన సన్నిహితులతో కలిసి ఆయన ఆశ్రమానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రమోద్ సావంత్ ఆయన సన్నిహితులు ఆశ్రమంలోని బ్రహ్మేశానంద స్వామీజీని కలిశారు. ఆయన నమస్కరించి.. ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఆయనతో కాసేపు ముచ్చటించారు. అందుకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..

# కృష్ణజింక పుర్రెను అక్రమంగా తీసుకెళ్తూ పట్టుబడ్డ అమెరికన్..!



**హైదరాబాద్ :**కృష్ణ జింక పుర్రెను అక్రమంగా తీసుకెళ్తూ ఓ అమెరికన్ పట్టుబడ్డాడు. కొమ్ములతో కూడిన పుర్రెను తన దేశానికి తీసుకెళ్తే ప్రయత్నంలో అతడు కస్టమ్స్ అధికారులకు పట్టబడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ ఘటన చోటు చేసు కుంది. అనుమానస్పదంగా కనిపించిన అమెరికన్ ప్రయాణికుడి లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. అందులో కొమ్ములతో కూడిన కృష్ణ జింక పుర్రె లభ్యమైంది. నిందితుడు ఢిల్లీ నుంచి న్యూయార్క్‌కు బయలుదేరినట్లు గుర్తించారు. అతని నుంచి పుర్రెను స్వాధీనం చేసుకుని, అదుపులోకి తీసుకున్నారు. 1962 నాటి కస్టమ్స్ యాక్ట్ ప్రకారం అతనిపై చర్యలకు ఉపక్రమించారు.

# ఏపీలో మూడు పార్టీల కలయిక చారిత్రక అవసరం : బీజేపీ చీఫ్ పురందేశ్వరి



**అమరావతి :** ఏపీలో రామరాజ్యం రావాలంటే మూడు పార్టీల కలయిక చారిత్రక అవసరమని బీజేపీ చీఫ్ పురందేశ్వరి అన్నారు. మంగళవారం విజయవాడలో బీజేపీ పదాధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కూటమి గెలుపుతోనే రామరాజ్యం వస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం విపరీతంగా అప్పులు చేసి ప్రజలపై భారం మోపారని, గ్రామ పంచాయతీ నిధులను సైతం దారి మళ్లించారని మండిపడ్డారు.ప్రభుత్వ భూములను తనఖా పెట్టారని విమర్శించారు. వైఎస్ జగన్‌ను గద్దె దించే లక్ష్యంగా కూటమికి ఒకటే ఎజెండా ఉందని స్పష్టం చేశారు. అవినీతి పాలన అంతమొందించాలి.. సుపరిపాలన రాష్ట్రంలో తీసుకురావాలన్న సంకల్పంతో మూడు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని వివరించారు. పార్లమెంట్, అసెంబ్లీ కూటమి అభ్యర్థుల విజయానికి అందరూ కృషి చేయాలని సూచించారు.

# ఆర్ఆర్ఆర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వాలని హైదరాబాద్ పెద్దమ్మతల్లి ఆలయం ఎదుట ఆందోళన



**అమరావతి :** ఏపీలోని నరసాపురం ఎంపీగా రఘురామరాజు టికెట్ ఇవ్వాలని ఆయన అభిమానులు ఆందోళన నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని పెద్దమ్మతల్లి ఆలయం ఎదుట ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. బీజేపీలో టికెట్ రాకుండా వైసీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అడ్డుపడ్డారని ఆరోపించారు. ఏపీ బీజేపీ నాయకులతో జగన్ కుమ్మక్కై ఆర్ఆర్ఆర్‌కు టికెట్ రాకుండా చేశారని విమర్శించారు.ఆర్ఆర్ఆర్ అంటే నియోజకవర్గ ప్రజల్లో ఒక ధైర్యం, నమ్మకముందని పేర్కొన్నారు. వైసీపీ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆయనను అడ్డుకోకపోతే గడ్డు పరిస్థితులు తప్పవన్న భయంతో జగన్ రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులు ఆర్ఆర్ఆర్‌కు పోటీకి అవకాశం ఇవ్వాలని కోరారు.

# నల్లగొండ బీజేపీ ఎంపీ అభ్యర్థిని మార్చాల్సిందే.. హైకమాండ్‌కు ఫిర్యాదుల వెల్లువ!

**నల్లగొండ :** నల్లగొండ జిల్లా బీజేపీ పార్టీలో అప్పుడే ముసలం మొదలైంది. నల్లగొండ ఎంపీ టికెట్ శానంపూడి సైదిరెడ్డికి కేటాయించడంపై స్థానిక నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఏది ఏమైనా సైదిరెడ్డిని మార్చాలని జిల్లా నాయకులు ఏకతాటిపైకి వచ్చారు. ఈ మేరకు జిల్లా బీజేపీ నేతలు పార్టీ పెద్దలను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.సైదిరెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బీజేపీ రాష్ట్ర నాయకులపై దాడు చేయించి కేసులు పెట్టారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అలాంటి వ్యక్తి టికెట్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించినట్లు తెలిసింది. సైదిరెడ్డికి ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించమని ముక్తకంఠంతో నినదించినట్లు సమాచారం. అయితే ఇదే సందర్భంలో తెరపైకి మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి పేరు రావడం మరింత గందరగోళానికి తెరలేపినట్లయింది.ఇటీవలే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన తేరా చిన్నపరెడ్డి, ఎంపీ టికెట్ ఇస్తామంటే బీజేపీలో చేరేందుకు సిద్ధమని సంకేతాలు పంపినట్లు తెలిసింది. బీజేపీ అధిష్ఠానం ఎంపీ అభ్యర్థిగా తేరా చిన్నపరెడ్డి పేరును పరిశీలిస్తున్నారని జిల్లా బీజేపీ నేతలు చెబుతున్నారు. దీంతో సైదిరెడ్డి వర్గీయుల్లో ఆందోళన నెలకొంది.

# తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

## నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 27 క్విక్ టుడే :** గ్రామీణ ప్రాంతాలతో పాటు, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు .నల్గొండ జిల్లాలో తాగునీటిని సరఫరా చేసే పథకాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేదని అన్నారు. అవసరమైన చోట చేతి పంపుల మరమ్మతు తో పాటు,అత్యవసరమైన చోట టాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని, తాగునీటిపై ఎప్పటికప్పుడు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లతో సమీక్షిస్తున్నామని తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు, మిషన్ భగీరథ, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తాగునీటిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముందుగా ధాన్యం కొనుగోలు పై సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై వివరిస్తూ 2023- 24 యాసంగి లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గాను, జిల్లా వ్యాప్తంగా 370 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 5 లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు రావచ్చని అంచనా




వేసినట్లు తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు ,ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు ,తూకం యంత్రాలు అన్నింటిని సిద్ధం చేశామని, అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు ధాన్యం రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి కొనుగోలు చేసే ప్రాంతాలతో పాటు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను సైతం గుర్తించడం జరిగిందని ,175 ఐకెపి ఆధ్వర్యంలో,180 పి ఏ సి ఎస్ ద్వారా, 15 రైతు ఉత్పత్తి దారుల కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈనెల 27న ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. 2023 వానాకాలం కష్టం మిల్లింగ్ రైస్(సి ఎం ఆర్) మిల్లింగ్ కు సంబంధించి రైస్ మిల్లర్లతో తరచూ సమావేశాలు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్ ను పూర్తి చేస్తామని వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ గుర్తించిన చోట 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సమీక్ష నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాల షెడ్యూల్ ను తయారు చేయాలని, అన్ని కేంద్రాలకు ఇన్చార్జిలను గుర్తించడంతోపాటు, ఎక్కడెక్కడ ప్రారంభిస్తున్నారో ప్రాంతాలతో సహా, నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్,, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, జెడ్పి సీఈఓ నల్గొండ జిల్లాలో తాగు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం.


# ఏప్రిల్ 4న కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పుష్పయాగం

**తిరుపతి :** తిరుపతి లోని శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగంజరుగనుంది. ఇందుకోసం ఏప్రిల్ 3న ఒక రోజు ముందుగా సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు అంకురార్పణతో కార్యక్రమం మొదలవుతుందని ఆలయ అర్చకులు వెల్లడించారు. ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు,
భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనావయితీగా వస్తుందన్నారు.ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసమని అన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 4న ఉదయం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహణ ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారాని వివరించారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 3న అష్టోత్తర శతకళశాభిషేకం, ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసిందని వెల్లడించారు.



# ఈ ఆహారంతో కిడ్నీలు పదిలం

**హైదరాబాద్ :**కిడ్నీలను దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పోషకాలతో నిండిన సమతులాహారం కీలకం. ఆహార నియమాల్లో చిన్నపాటి మార్పులతో కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. సోడియం, పాస్ఫరస్, పొటాషియంతో కూడిన ఆహారం అధికంగా తీసుకోవడం కిడ్నీలపై అదనపు భారం మోపుతుంది. ఇతర కాంప్లికేషన్స్ తలెత్తకుండా ఈ తరహా ఆహారాన్ని తగిన మోతాదు మించకుండా చూసుకోవాలి.
అధిక ప్రొటీన్ ఆహారం కూడా కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో మూత్రపిండాలపై పనిభారం పెంచుతుంది. ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే వాటిలో ఉండే పోషకాలు,



యాంటీఆక్సిడెంట్లు కిడ్నీ పనితీరుకు ఊతమిస్తాయి. పండ్లు, కూరగాయలతో పాటు తృణధాన్యాలను తీసుకోవడం, బీపీ, శరీర బరువును అదుపులో ఉంచుకోవడంతో కిడ్నీ పనితీరు మెరుగవుతుంది.విటమిన్స్, మినరల్స్‌తో కూడిన ఆహారం కిడ్నీలకు మేలు చేయడంతో పాటు రోజంతా ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉండేందుకు ఉపకరిస్తాయి. ఇవి వాపు ప్రక్రియ నివారించి, రోగ నిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి. కిడ్నీ వ్యాధితో బాధపడేవారు పోషకాహారంతో పాటు సమతులాహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కిడ్నీల ఆరోగ్యానికి పండ్లలో ముఖ్యంగా జామ, యాపిల్, పియర్, చెబుతున్నారు.

# సాగు నీళ్లివ్వడంలో కాంగ్రెస్ సర్కారు విఫలం

## : వినోద్‌కుమార్

**రాజన్న సిరిసిల్ల :** పంటలెండిన రైతులబాధలు చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నదని, వంద రోజుల్లో 50 టీఎంసీలు సముద్రం పాలయ్యాయని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు సాగునీళ్లివ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో ఎండిన పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేడిగడ్డ నుంచి రోజుకు 50 వేల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోయినా యాసంగి సాగుకు నీళ్లివ్వలేదని విమర్శించారు.మేడిగడ్డ బరాజ్ మూడు పిల్లర్లు కుంగితే దానిని సాకుగా చూపించి ప్రాజెక్టులను ఎండబెట్టి, చేశారు.



# బెట్టింగ్‌లకు బానిసై కోటి రూపాయలు అప్పు చేసిన భర్త..

# ఆత్మహత్య చేసుకున్న భార్య..!



**హైదరాబాద్ :** క్రికెట్ బెట్టింగ్ వ్యసనం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. బెట్టింగులకు బానిసైన భర్త కోటి రూపాయలు అప్పు చేయడంతో.. అప్పులు ఇచ్చిన వాళ్ల సూటిపోటీ మాటలు భరించలేక భార్య ఆత్మహత్య చేసుకుంది. కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ పట్టణంలో విషాద ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. చిత్రదుర్గకు చెందిన దర్శన్ బాబు, రంజిత (23) కు 2020లో వివాహం జరిగింది. అయితే దర్శన్ బాబు బెట్టింగ్ వ్యసనం ఉందని రంజితకు అప్పటికి తెలియదు. 2021లో ఆ వ్యసనాన్ని గుర్తించిన రంజిత వద్దని వారించింది. అయినా దర్శన్ బాబు వినిపించుకోలేదు. బెట్టింగ్ కోసం రూ. 1.5 కోట్లు అప్పులు చేశాడు. దాంతో అప్పులు ఇచ్చిన వాళ్ల తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. దాంతో ఆస్తిపాస్తులన్నీ అమ్ముకుని రూ. 66 లక్షల అప్పు తీర్చాడు. కానీ మరో రూ. 84 లక్షల అప్పు మిగిలిపోయింది. ఆ అప్పును తీర్చే మార్గం లేకపోవడంతో ఆయన ఇంట్లో ఉండకుండా అప్పులవాళ్ల నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. దాంతో అప్పుల వాళ్లు భార్య రంజితను నిదీయడం మొదలుపెట్టారు. సూటిపోటి మాటలతో వేధించారు. దాంతో మనస్తాపం చెందిన రంజిత ఈ నెల 18న ఉరేసుకుని ప్రాణం తీసుకుంది. ఘటనపై మృతురాలు తండ్రి వెంకటేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పులవాళ్ల వేధింపులే తన కుమార్తె బలవన్మరణానికి కారణమని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అప్పులు ఇచ్చినవాళ్లే తన అల్లుడిని బలవంతంగా బెట్టింగ్‌కు బానిసను చేశారని ఆరోపించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మృతురాలికి రెండేళ్ల కొడుకు ఉన్నాడు.

# పోకో నుంచి బడ్జెట్ ఫ్రెండ్లీ ఫోన్ పోకో సీ61..

## ధరెంతంటే..!




**న్యూఢిల్లీ :** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ పోకో మరో బడ్జెట్ ఫోన్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. పోకో సీ61 పేరుతో వస్తున్న ఈ ఫోన్ మీడియాటెక్ హెలియో జీ36 ప్రాసెసర్‌తో పని చేస్తుంది. గత నెలలో ఆవిష్కరించిన రెడ్‌మీ ఏ3 ఫోన్‌ను రీబ్రాండ్ చేసి పోకో సీ61 ఫోన్ ఆవిష్కరించినట్లు తెలుస్తున్నది. 10వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బ్యాక్డ్ 8-మెగా పిక్సెల్ డ్యుయల్ కెమెరా యూనిట్, రెండు ర్యామ్‌లూ రెండు స్టోరేజీ వేరియంట్లతోపాటు మూడు కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ నెలాఖరు నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. పోకో సీ61 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 6,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ. 7,999 పలుకుతుంది. ఈ నెల 28 మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయాలు ప్రారంభం అవుతాయి. డైమండ్ డస్ట్ బ్లాక్. ఎథరల్ బ్లూ, మైస్టికల్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో ఫోన్ సొంతం చేసుకోవచ్చు. పోకో సీ61 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 180 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్3 ప్రొటెక్షన్‌తోపాటు 6.71 ఎల్ సీడీ హెచ్డీం ఎల్‌సీడీ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఈ ఫోన్ మీడియాటెక్ హెలియో జీ36 ఎస్వోసీ ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటది. ఏఐ బ్యాక్డ్ డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటుంది. 8-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, అన్ స్పెసిఫైడ్ సెకండరీ సెన్సర్ విత్ ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. పోకో సీ61 ఫోన్ 10వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతోపాటు 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. డ్యుయల్ సిమ్, 4జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ, బయో అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది.

# వరుణ్ గాంధీ దారెటు..? ఫిలిబిత్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా?



**న్యూఢిల్లీ :** లోక్‌సభ తొలిదశ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నది. ఇప్పటికే నామినేషన్ల పర్వం మొదలైంది. ప్రస్తుతం యూపీలోని ఫిలిబిత్ నియోజకవర్గంపై అందరి దృష్టి నెలకొన్నది. ప్రస్తుతం సిట్టింగ్ ఎంపీగా సంజయ్ గాంధీ కొనసాగుతున్నారు. బీజేపీ నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో ఆయనకు కాషాయ పార్టీ టికెట్‌ను నిరాకరించింది. ఆయన స్థానంలో కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన జితిన్ ప్రసాదకు టికెట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నెల 27న ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ల పర్వం బుధవారంతో ముగియనున్నది. ఈ క్రమంలో ఆయన సైలెంట్‌గా ఉంటూ వస్తున్నారు. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారా? నామినేషన్ వేస్తారా? లేదా స్పష్టత రాలేదు. ఈ పరిస్థితుల్లో వరుణ్ గాంధీ ఫిలిబిత్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని వదులుకుంటారా? అనే చర్చ జరుగుతున్నది. గత నాలుగు పర్యాయాలుగా ఫిలిబిత్ నియో జకవర్గంలో బీజేపీ గెలుస్తూ వస్తున్నది. దాదాపు మూడు దశాబ్దాలుగా గాంధీ కుటుంబం ఇక్కడ ఆధిపత్యం చెలాయిస్తూ వస్తున్నది. వరుణ్ గాంధీ ఇక్కడి నుంచి రెండు సార్లు ఎంపీగా పోటీ చేశారు. అంతకు ముందు ఆయన తల్లి మేనకా గాంధీ ఆరుసార్లు ఎంపీగా గెలుపొందారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో వరుణ్ గాంధీ తొలిసారిగా పిలిభిత్ నుంచి ఎంపీ అయ్యారు. 2014లో బీజేపీ ఆయనను సుల్తాన్‌పూర్ నుంచి బరిలోకి దిపింది. అక్కడ ఆయన గెలుపొందారు. మళ్లీ 2019లో మళ్లీ పిలిభిత్ స్థానం నుంచి పోటీ చేసి మళ్లీ ఎంపీగా విజయం సాధించారు. వరుణ్ గాంధీ ఇటీవల గతంలో ఎన్నడూ లేనివిధంగా సొంత ప్రభుత్వంపైనే విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మధ్య విమర్శలు తగ్గించారు. ఈ క్రమంలో బీజేపీ టికెట్ ఇస్తుందా? లేదా ? అనే ఊహాగానాలున్నాయి. చివరకు అనుకున్నట్లుగానే కాషాయ పార్టీ వరుణ్ గాంధీకి టికెట్ నిరాకరిస్తూ జితిన్ ప్రసాద వైపు మొగ్గు చూపుతూ టికెట్ ఇచ్చింది. ప్రస్తుతం వరుణ్ గాంధీ ఏం నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా? లేదంటే ఎన్నికలకు దూరంగా ఉంటారా? అనే ఆస్తకికరంగా మారింది. ఇక జితిన్ ప్రసాద్ 2004 లోక్‌సభ ఎన్నికల్లో షాజహాన్‌పూర్ నుంచి కాంగ్రెస్ టికెట్‌పై గెలుపొందారు. 2009 ఎన్నికల్లో ధౌరహర స్థానం నుంచి విజయం సాధించి కేంద్రమంత్రిగా పని చేశారు. 2021లో ఆయన కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. ప్రస్తుతం యోగి నేతృత్వంలోని యూపీ ప్రభుత్వంలో పబ్లిక్ వర్క్స్ మినిస్టర్‌గా కొనసాగుతున్నారు.

# హీట్‌వేవ్ వార్నింగ్..

# ఓటర్లకు ఈసీ కీలక సూచనలు



**న్యూఢిల్లీ :** వేసవి ఆరంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. దేశం లోని చాలా రాష్ట్రాల్లో ఎండ తీవ్రత విపరీతంగా ఉంటోంది. సాధారణం కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉక్కపోతకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ఈ ఏడాది వేసవి కాలంలో వేడిగాలులు, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది మరోవైపు లోక్‌సభ ఎన్నికలు కూడా వేసవిలోనే ఉండటంతో కేంద్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. హీట్‌వేవ్ నేపథ్య లో ఓటర్లకు కీలక సూచనలు చేసింది లోక్‌సభ ఎన్నికల కోసం ఇప్పటికే ఈసీ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు 7 విడతల్లో ఓటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. జూన్ 4న ఫలితాలు వెల్లడించనుంది. ఈ ఎన్నికల సమయంలోనే ఎండలు కూడా ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో ఈసీ ఓటర్ల పలు సూచనలు చేసింది. ఓటర్లకు ఈసీ చేసిన సూచనలు..ఎండలో బయటకు వెళ్లడం మానుకోవాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుంచి 3 మధ్య బయట పనులు మానుకోవాలి. దాహం వేయకపోయినా తరచూ వీలైనంత ఎక్కువగా నీటిని తీసుకుంటూ ఉండాలి. తేలికైన, లైట్ కలర్, వదులుగా, పోరస్ కాటన్ దుస్తులను ధరించాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు రక్షణగా కళ్లజోళ్లు, గొడుగు లేదా టోపీ, కాళ్లకు బూట్లు లేదా చప్పల్స్ ఉపయోగించాలి. బయట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్న పుడు శ్రమతో కూడిన పనులను మానుకోవాలి. ప్రయాణ సమయంలో మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లాలి. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ ఉండాలి.

## తురా లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ వేసిన అగాథా సంగ్మా..



**న్యూఢిల్లీ :** లోక్‌సభ తొలి విడత పోలింగ్ కోసం నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగుతున్నది. రేపటితో నామినేషన్‌ల గడువు ముగియనుండటంతో ఇవాళ అధిక సంఖ్యలో నామినేషన్‌లు దాఖలయ్యాయి. మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ అభ్యర్థి, మాజీ సీఎం పీఏ సంగ్మా కుమార్తె, ప్రస్తుత సీఎం కాన్రాడ్ సంగ్మా సోదరి అగాథా సంగ్మా నామినేషన్ వేశారు. తురా లోక్‌సభ స్థానం నుంచి అగాథా నామినేషన్ దాఖలు చేశారు. తనకు సన్నిహితంగా ఉండే ఎన్‌పీపీ నేతలతో కలిసి వచ్చి ఆమె రిటర్నింగ్ అధి కారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో మళ్లీ ఎన్డీఏ కూటమే అధికారంలోకి వస్తుందని అన్నారు. ఎన్డీఏ గెలుపుతో దేశంలో అభివృద్ధి పథం కొనసాగుతుందని చెప్పారు.

## డెల్‌లో కొనసాగుతున్న లేఆఫ్స్ : 6000 మంది ఉద్యోగులపై వేటు

**హైదరాబాద్ :** టెక్ దిగ్గజాలు లేఆఫ్స్‌ను కొన సాగిస్తుండటం ఉద్యోగుల్లో గుబులు రేపుతోంది. ఓవైపు ఉద్యోగుల సంఖ్యను కుదిస్తూనే హైరింగ్‌ను కూడా పరిమితంగా చేపడుతున్నట్టు డెల్ వెల్లడించింది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా డెల్ 6000 మంది ఉద్యోగులపై వేటు వేసింది. గత రెండేండ్లుగా తన కంప్యూటర్లను ఎక్కువ మంది ప్రజలు కొనుగోలు చేయక




పోవడంతో ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నట్టు డెల్ తెలిపింది. విక్రయాలు పడిపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టిన క్రమంలో ఉద్యోగులపై వేటు వేయక తప్పలేదని కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. ఇక పీసీలతో పాటు క్లైంట్స్ సొల్యూషన్స్ గ్రూప్ నుంచి ఏడాది మొత్తానికి రాబడి పెరుగుతుందని డెల్ అంచనా వేస్తోంది. అయితే ఏడాది చివరి మూడు నెలల్లో ఈ రంగం నుంచి రాబడి 12 శాతం పడిపోయింది. రాబోయే రోజుల్లో కొంత గడ్డు పరిస్థితులు ఎదురైనా తమ ప్రోడక్ట్స్‌కు మెరుగైన డిమాండ్ ఉంటు ందని డెల్ అంచనా వేస్తోంది.

కాగా ఉద్యో గులకు డెల్ ఇటీవల చేసిన హెచ్చరికలకు టెకీల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ఇప్పటికీ ఇంటి నుంచి పనిచేస్తున్న ఉద్యో గులకు పదోన్నతుల విషయంలో పరిగణ నలోకి తీసుకోబ మని డెల్ స్పష్టం చేసిం ది. ఉద్యోగులు తిరిగి కార్యాలయాల నుం చి పని చేయడం ప్రారంభించాలని డెల్ కోరింది.

## న్యాయవాది వృత్తిని పురుషులతో సమానంగా మహిళలు ఎంచుకోవడం హర్షణీయం : సీజే చంద్రచూడ్

**అమరావతి :** న్యాయవాద వృతి ఎంతో గొప్పదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి డాక్టర్ వై. చంద్రచూడ్ అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు కూడా న్యాయవాద వృతి ఎంచు కుంటుండడం సంతోషించదగ్గ విష



యమని పేర్కొన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయంలోని శ్రీని వాస ఆడిటోరియంలో జరిగిన ఎస్వీయూ న్యాయశాఖ 10వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా సీజే మాట్లా డుతూ నిష్పాక్షిత , నిజాయితీ, సమర్థత వంటి లక్షణాలను చిన్ననాటి నుంచే అలవ రుచుకుంటే ఉన్నతస్థా నం లోకి రాణించే అవకాశం ఉంటుందని సూ చించారు. న్యాయ వాద వృత్తి ఎంచుకున్న విద్యా ర్థులు న్యా యవృత్తిని గౌరవిస్తూ విద్యన భ్యసిం చాలన్నారు. రేపు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న చేరుకోనున్నారు.

## పాక్‌లో ఆత్మాహుతి దాడి : ఐదుగురు చైనీయుల మృతి

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్‌లోని ఖైబర్ పఖ్తుంక్వా ప్రావిన్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఐదుగురు చైనా జాతీయులతో పాటు ఓ స్థానికుడు మరణి ంచారు. వారు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై దాడి జరిగిన క్రమంలో పేలుడు సంభవి ంచి ంది. ఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీ సులు సహాయ చర్యలు చేపట్టారు. ఇస్లా మాబాద్ నుంచి దాసులో




తమ క్యాం ప్‌నకు చైనా జాతీయుల కాన్వాయ్ వెళుతు ండగా పేలుడు పదార్థాలు నింపిన వాహనం వారి కాన్వాయ్‌ను ఢీ కొట్టగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు చైనా జాతీ యులతో పాటు వారి డ్రైవర్ (పాకిస్తాన్) ప్రా ణాలు కోల్పోయారని పోలీస్ అధికారి వెల్లడి ంచారు. కాన్వాయ్‌లో ఇతర వ్యక్తులను క్షేమ ంగా బయటకు తీసుకువచ్చామని తెలి పారు. దాసు ప్రాంతంలో గతంలో కూడా చైనా జాతీ యులు లక్ష్యంగా దాడులు జరి గాయి. 2021లో బస్‌పై జరిగిన పేలు డులో 9 మంది చైనా జాతీయులతో పాటు 13 మం ది మరణి ంచారు. ఇక 2023 ఆగస్ట్‌లో పాకి స్తా న్‌లోని బెలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చైనా ఇం జ నీర్ల కాన్వాయ్‌పై సాయుధ రెబెల్స్ దాడి చేప ట్టారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 361 పాయింట్ల పతనమైన సెన్సెక్స్..

**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,396.97 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఏ దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. పొద్దంతా ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 72,705.29



పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 72,363.03 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 361.64 పాయింట్ల నష్టంతో 72,470.30 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 92.05 పాయింట్ల పతనమై.. 22,004.70 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో 1,355 షేర్లు పురోగమించగా.. 2447 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో ఇండస్ట్రీస్, బ్రిటానియా ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, ఎల్అండ్‌టీ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐషర్ మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో నష్టపోయాయి. సెక్టోరల్‌లో బ్యాంక్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండెక్స్ ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గగా.. క్యాపిటల్ గూడ్స్, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్ 0.5-1 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం పెరిగి స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిశాయి.

## అనకాపల్లి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ముత్యాలనాయుడు.. అభ్యర్థుల ఎంపికను పూర్తి చేసిన జగన్




**అమరావతి :** ఏపీలో అధికార వైసీపీ పార్టీ అభ్యర్థుల జాబితాను పూర్తి చేసింది. రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు పేర్లను ప్రకటించి అందరికంటే ముందు వరుసలో నిలిచింది. అనకాపల్లి ఎంపీ స్థానాన్ని నిలిపివేసిన వైసీపీ అధ్యక్షుడు , సీఎం వైఎస్ జగన్ మంగళవారం ఆ స్థానానికి కూ డా అభ్యర్థిని ఖరారు చేశారు. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్న బూడి ముత్యాలనాయుడి అనకాపల్లి బరిలో నిలుపుతున్నట్లు వెల్లడించారు. కొప్పుల వెలమ సామాజిక వర్గానికి చెందిన ముత్యాలనాయుడు ప్రస్తుతం మాడుగుల సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

## షియోమీ ఈవీ వచ్చేస్తోంది.. సింగిల్ చార్జింగ్‌తో 800 కిలోమీటర్లు!



**న్యూఢిల్లీ :** ఈవీ రంగంలోకి మరో సంస్థ అడుగుపెట్టబోతున్నది. చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియో మీ..తాజాగా ఈ గురువారం తన తొలి ఈవీ మాడల్‌ను విడుదల చేయబోతున్నది. ఈ విష యాన్ని కంపెనీ సీఈవో లియో జున్ స్పష్టం చేశారు. రెండు రకాల్లో లభించనున్న తొలి ఎలక్ట్రిక్ వాహనమైన ఎస్‌యూ7, ఎస్‌యూ7 మ్యాక్స్ మాడళ్లు ఉన్నాయి. ఈ మాడల్ ధర 5 లక్షల యువాన్ (69,424 డాలర్లు) లోపు ఉంటుందని అంచనా.రెండు రకాల్లో లభించనున్న ఈ మాడళ్లలో 73.6 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 668 కిలోమీటర్లు, 101 కిలోవాట్ల బ్యాటరీ 800 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ వాహనాన్ని డిసెంబర్‌లోనే ప్రదర్శించింది. అంతర్జాతీయ ఈవీ దిగ్గజాలు టెస్లా, పోర్షే కంటే టెక్నాలజీ పరంగా అత్యాధునికంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. వచ్చే పదేండ్లలో ఈవీ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి 10 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టబోతున్నది షియోమీ.

ఈవీలను తయారు చేయడానికి చైనాలో సరికొత్తగా ప్లాంట్‌ను నెలకొల్పుతున్నది.వాహనాల ప్రత్యేకతలుకేవలం 2.78 సెకండ్లలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఎస్‌యూ7 మ్యాక్స్ మాడల్ గంటకు 265 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.5.28 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఎస్‌యూ7 గంటకు 210 కిలోమీటర్ల దూరం వెళ్లనున్నది.హై-టెక్నాలజీ ఫీచర్‌తో రూపొందించిన ఈ మాడల్‌లో పార్కింగ్ అసిస్టెన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ స్క్రీన్, 25-స్పీకర్ సిస్టమ్, కనెక్టివిటీ ఆప్షన్ ఎంచుకోవచ్చును.


## మొబైల్ చార్జీలకు మళ్లీ రెక్కలు.. ఎన్నికల తర్వాత పెంచనున్న టెలికం సంస్థలు!

**న్యూఢిల్లీ :** మొబైల్ చార్జీలకు మళ్లీ రెక్కలు రాబోతున్నాయి. గత రెండేండ్లుగా చార్జీలను ముట్టుకోని దేశీయ టెలికం సంస్థలు మళ్లీ వినియోగదారులపై భారం మోపడానికి సిద్ధమవుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఒక్కో టెలికం సంస్థ తమ టారిఫ్‌లను 15 శాతం నుంచి 20 శాతం వరకు పెంచే అవకా శాలున్నాయని బ్రోకరేజ్ సంస్థలు అంచనావేస్తున్నాయి. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్ ధరల పెంపుపై సరైన సమయం కోసం వేచిచూస్తున్నాయని, దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగనుండటంతో ఇవి పూర్తి అయిన తర్వాతనే పెంపుపై ఓ నిర్ణయం తీసుకోనున్నాయి. కస్టమర్ నుంచి వచ్చే సరాసరి ఆదాయం పెంచు కోవడంలో భాగంగా మరోసారి కస్టమర్లపై భారం మోపడానికి సిద్ధమవుతున్నాయి.ధరల్లో వ్యత్యాసంఎంట్రీ లెవల్ కస్టమర్ల కోసం టెలికం సంస్థలు ప్రత్యేక ధరల్లో ప్లాన్లను ప్రకటిం చాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. 4జీ, 5జీ సేవలు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి టెలికం సంస్థలు ఇబ్బడిముబ్బడి టారిఫ్ ప్లాన్ల ధరల్లో మార్పులు చేస్తున్నాయి. దీంతో తక్కువ ఆదాయం కలిగిన వారు తమ నెట్‌వర్క్ నెలనెల చెల్లింపులు జరపలేకపోతు న్నారని, దీంతో టెలికం సంస్థలు వీరికోసం ప్రత్యేక ప్లాన్లను ఆవిష్కరించాల్సి అవసరం ఎం తైనా ఉన్నదని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే టెలికం చార్జీలు తక్కువగా ఉన్న భారత్‌లో 5జీ నెట్‌వర్క్ కోసం సంస్థలు భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టాయి. 2021లో చార్జీలను పెంచాయి.



## లీ హెల్త్ నుంచి గుండె సంరక్షణ ఔషధం

**హైదరాబాద్ :** దేశంలో న్యూట్రాసూటికల్స్ తయారీలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన లీ హెల్త్ డొమెయిన్.. గుండె సంరక్షణ కోసం సహజ సిద్ధమైన ఔషధ మూలికలతో తయారైన లైఫోస్టెరాల్ సాఫ్ట్ జెల్ క్యాప్సూల్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. వెల్లుల్లి సారం, గామా ఒరిజనోల్, ఫైటోస్టెరాల్, లైకోపీన్, పసుపులో ఉండే కుర్కుమిన్, మెంతికూర, నల్ల మిరియాలు నుంచి తీసిన పైపెరిన్ సమ్మేళనాలను జోడించి తయారు చేసింది.హృదయ సంబంధ వ్యాధులతో విస్తృత పరిశోధన తర్వాత లైఫోస్టెరాల్‌కు రూపకల్పన చేసినట్లు కంపెనీ డైరెక్టర్ ఆళ్ల లీలా రాణి తెలిపారు. కీళ్ల నొప్పులు, కంటి జబ్బులు, జలుబు, దగ్గు వంటి సమస్యలకూ పరిష్కారం చూపనున్న ఈ ఔషధాన్ని విదేశాల్లోనూ అమ్మనున్నట్లు సంస్థ ప్రకటించింది.




## షుగర్ ఫ్యాక్టరీ అశం ఆ పార్టీ నేతలకు ఎన్నికల స్టంట్ మాత్రమే : బాజిరెడ్డి గోవర్దన్



**జగిత్యాల :** పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని వినిపించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్‌అన్నారు. జగిత్యాల) పట్టణం లోని బీఎల్ఎన్ గార్డెన్స్, దేవి శ్రీ గార్డెన్స్‌లో జగిత్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ డూప్లికేట్ పార్టీలు అని విమర్శించారు.కాంగ్రెస్ నేతలకు షుగర్ ఫ్యాక్టరీ ఒక ఎన్నికల స్టంట్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని మండిపడ్డారు.

బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో ఎదుర్కోలేకనే తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.ప్రజల చెవిలో పువ్వులు పెట్టే విధంగా జీవన్ రెడ్డి మాటలు ఉన్నాయన్నారు. ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

# వారానికి 24 వేల విమానాలు.. వేసవి షెడ్యూల్‌ను ప్రకటించిన సంస్థలు

**న్యూఢిల్లీ :** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని విమానయాన సంస్థలు భారీ స్థాయిలో సర్వీసులు అందించడానికి సిద్ధమయ్యాయి. ఈ నెల 31 నుంచి వారానికి 24,275 చొప్పున దేశీయంగా విమాన సర్వీసులు అందించబోతున్నట్లు ప్రకటించాయి. గతంతో పోలిస్తే ఇది 6 శాతం అధికమని ఏవియేషన్ రెగ్యులేటర్ డీజీసీఏ వెల్లడించింది. ఇండిగో, ఎయిర్ ఇండియా, విస్తారాలు అత్యధికంగా విమాన సర్వీసులు నడపనుండగా..

స్పైస్‌జెట్ మాత్రం తన సర్వీసుల సంఖ్యను తగ్గించుకుంటున్నది. మార్చి 31 నుంచి అక్టోబర్ 26 వరకు ఈ ఏడాదికిగాను సమ్మర్ షెడ్యూల్‌ను ప్రకటించాయి సంస్థలు. ఈ సమ్మర్ సీజన్‌లో దేశీయ విమానయాన సంస్థలు అమెరికాతోపాటు బ్రిటన్, ఉజ్బెకిస్తాన్, మాల్దీవ్స్, జారియాతోపాటు 37 దేశాలకు విమాన సర్వీసులు నడుపుతున్నాయి.27 దేశీయ విమానాశ్రయాల నుంచి అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు.వారానికి 1,922 అంతర్జాతీయ రూట్లలో విమాన సర్వీసులు.ఈ నెల 28 నుంచి ఆకాశ ఎయిర్ అంతర్జాతీయ రూట్‌లో విమాన సేవలు.ఈ సీజన్ నుంచి కొత్తగా అజామ్‌గఢ్, అలిగఢ్, చిత్రకూట్, గోండియా, జలగాన్, మొరదాబాద్, పిథోర్‌గర్ విమానాశ్రయాలు అందుబాటులోకి.ఇండిగో ఈ సమ్మర్‌లో 13,050 విమాన సర్వీసులను నడపబోతున్నది.ఎయిర్ ఇండియా 2,278, విస్తారా 2,324, ఆకాశ ఎయిర్ 903 సర్వీసులు.1,657కి కుదించిన స్పైస్‌జెట్.అంతర్జాతీయ రూట్‌లో ఎయిర్ ఇండియా 455 విమానాలు నడపనుండగా, ఇండిగో 731, విస్తారా 184కి పెంచుకుంటున్నాయి.




# బీజేపీ మొండిచేయి.. వరుణ్ గాంధీని పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నేత

**న్యూఢిల్లీ :** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ వరుణ్ గాంధీ బీజేపీ టికెట్ నిరాకరించిన విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్ పిలిభిత్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న వరుణ్ గాంధీ గత కొంతకాలంగా పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తూ వస్తున్న కారణంగా ఈ సారి ఎన్నికల్లో బీజేపీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో హస్తం పార్టీ వరుణ్ గాంధీకి తాజాగా ఓ ఆఫర్ ఇచ్చింది. వరుణ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మీడియాతో మంగళవారం మాట్లాడుతూ.. వరుణ్ గాంధీ వస్తే తాము స్వాగతిస్తామన్నారు. గాంధీ కుటుంబంతో సంబంధాలు ఉన్న కారణంగా ఆయనకు బీజేపీ టికెట్ నిరాకరించిందని ఆరోపించారు. 'వరుణ్ గాంధీ కాంగ్రెస్‌లోకి వస్తే మేం ఎంతో సంతోషిస్తాం. అతను విద్యావంతుడు. క్లీన్ ఇమేజ్ కలిగిన వ్యక్తి. కానీ గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో బీజేపీ టికెట్ నిరాకరించింది. అందుకే ఆయనను మేం సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం' అని అధిర్ రంజన్ అన్నారు.ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ.. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వచ్చారు. కీలక అంశాల్లో పార్టీ నిర్ణయాలపైనే బహిరంగ విమర్శలు గుప్పిస్తుంటారు. కొంతకాలంగా తన లోక్‌సభ నియోజకవర్గమైన పిలిభిత్‌లో క్రియాశీలకంగా ఉంటున్న ఆయన.. పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంటూ వస్తున్నారు. అదే సమయంలో కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మాట్లాడుతున్నారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారంటూ ఊహాగానాలు కూడా వెలువడ్డాయి.ఈ క్రమంలో ఈసారి కమలం పార్టీ వరుణ్ గాంధీకి టికెట్ ఇవ్వలేదు. మరోవైపు వరుణ్ గాంధీ తల్లి మేనకా గాంధీకి మాత్రం బీజేపీ మరోసారి అవకాశం ఇచ్చింది. యూపీలోని సుల్తాన్‌పుర్ నుంచి మరోసారి బరిలోకి దింపింది. పిలిభిత్ నుంచి వరుణ్ గాంధీ 2009, 2019లో విజయం సాధించారు. ఆయన రెండుసార్లు బీజేపీ నుంచే గెలిచిన విషయం తెలిసిందే.



# కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా వ్యాఖ్యలు బాధించాయి : కంగనా రనౌత్

**హైదరాబాద్ :** బాలీవుడ్ క్వీన్ కంగనా రనౌత్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. కంగనాపై కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనెట్ సోషల్ మీడియా వేదికగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారమే రేపాయి. ఈ వ్యాఖ్యలపై కంగనా స్పందించింది. బ్యాక్‌గ్రౌండ్, ప్రొఫెషన్ ఏదేమైనప్పటికీ ప్రతి మహిళకు గౌరవం దక్కాల్సిందేనన్నారు. కాంగ్రెస్ నేత చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయన్నారు.చండీగఢ్ విమానాశ్రయం వెలుపల కంగనా మీడియాతో మాట్లాడారు. మండిని ప్రపంచవ్యాప్తంగా ఛోటా కాశీగా పిలుస్తారన్నారు. అయితే, కాంగ్రెస్ నేతలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే ప్రశ్నకు.. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తనను ఢిల్లీకి పిలిపించారని.. ఆయనను కలిసిన తర్వాత సమాధానం చెబుతానన్నారు. సుప్రియా.. కంగనా ఫొటోను షేర్ చేస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ పోస్ట్ పెట్టారు. దీనికి కంగనా సైతం ధీటుగా బదులిచ్చింది. ఎన్నో చిత్రాల్లో అనేక విభిన్న పాత్రలు పోషించానని తెలిపింది.రజ్జో మూవీలో వేశ్యగా, తలైవా చిత్రంలో విప్లవ నేతగా వరకు ఎన్నో క్యారెక్టర్లు చేశానని చెప్పింది. మన కూతుళ్లను స్వేచ్ఛగా ఉండనివ్వాలని.. ప్రతి మహిళను గౌరవించాలని కంగనా పేర్కొంది.



# లెనోవో కొత్త టాబ్లెట్ లెనోవో టాబ్ ఎం11.. ఇవీ ఫీచర్లు..!

**హైదరాబాద్ :** ప్రముఖ చైనా టెక్నాలజీ సంస్థ లెనోవో అత్యాధునిక ఫీచర్లతో తన సరికొత్త టాబ్లెట్ లెనోవో టాబ్ ఎం 11 ఫోన్ మంగళవారం ఆవిష్కరించింది. గత జనవరిలో జరిగిన కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్)లో తొలుత ఈ టాబ్లెట్ ను ప్రదర్శించింది లెనోవో. మీడియాటెక్ హెలియో జీ88 ఎస్వోసీ ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీ, 15 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 7040 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో పని చేస్తుంది.రెండు కనెక్టివిటీ వేరియంట్లలో లభ్యం అవుతున్నది లెనోవో టాబ్ ఎం11. వై-ఫై ఆప్షన్ మాత్రమే గల లెనోవో ఎం11 రూ.17.999 , ఎల్టీఈ వేరియంట్ విత్ లెనోవో టాబ్ పెన్ వేరియంట్ రూ.21,999 పలుకుతుంది. లెనోవో ఇండియా వెబ్ సైట్, ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయిస్తారు. ఈ నెల 26 నుంచి అమెజాన్ లోనూ బుక్ చేసుకోవచ్చు.లెనోవో టాబ్ ఎం11 టాబ్లెట్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 400 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తో 11-అంగుళాల డబ్ల్యూయూఎక్స్‌జీఏ (1920ఐ1200 పిక్సెల్స్) ఐపీఎస్ ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. హెచ్డీ క్వాలిటీ నెట్ ఫ్లిక్స్ స్ట్రీమింగ్ కోసం టీయూవీ రైన్ లాండ్ సర్టిఫికేషన్ ఇస్తారు. 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీ కెపాసిటీ గల ఈ టాబ్లెట్ ఆండ్రాయిడ్ 13 బేస్డ్ యూఐ వర్షన్ పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఓఎస్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. డాల్బీ ఆట్మోస్ ఆడియో మద్దతుతో క్వాడ్ స్పీకర్లు ఉంటాయి. లెనోవో టాబ్ పెన్‌తో పోలిస్తే లెనోవో టాబ్ ఎం11 టాబ్లెట్ సౌకర్యవంతంగా ఉంటుంది. 3.5 ఎంఎం హెడ్ ఫోన్ జాక్ తోపాటు రాయడానికి, డ్రాయింగ్ కోసం డిజిటల్ పెన్స్ ఉంటాయి. యూఎస్బీ టైప్-సీ పోర్ట్ తోపాటు వై-ఫై, బ్లూటూత్ 5.1 కనెక్టివిటీ కలిగి ఉంటుంది.స్టైలస్ ఇన్ పుట్ సదుపాయంతో వస్తున్న ఈ టాబ్లెట్‌లో 'నెబో' యాప్ ఇన్ బిల్ట్ గా ఇవ్వడంతో నోట్స్ రాసుకోవచ్చు. యూజర్ల చేతి రాతను కూడా టెక్స్ట్ గా మార్చేస్తుంది. కఠినమైన మ్యాథ్స్ ఈక్వేషన్ల పరిష్కారానికి మై స్క్రిప్ట్ క్యాలిక్యులేటర్ కూడా ఉంటది.



## సోషల్ మీడియాలో వచ్చే
# పుకార్లను నమ్మొద్దు

- సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు, మార్ఫింగ్ ఫోటోలు పోస్టు చేయొద్దు
- తప్పుడు పోస్టులు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తాం
- సీపీ డా. అనురాధ



**సిద్దిపేట, మార్చి 26**

సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను ఎవరూ నమ్మకూడదని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డా. అనురాధ తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటీ యాక్ట్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికల పురస్కరించుకొని ప్రత్యేకంగా సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ వేదికగా తప్పుడు పోస్టులు పెట్టిన, షేర్ చేసినా పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూం వాట్సప్ నెంబర్‌కు 8712667100 సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ముఖ్యంగా యువత వారి భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నడుచుకోవాలని, సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడవద్దని, భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు.

## కొండపాక జర్నలిస్టు సంఘం అధ్యక్షునిగా
# చిలుముల వెంకటేశ్

- దుద్దేడ లో మండల జర్నలిస్టుల సంఘం నూతన పాలకమండలి ఎన్నిక



**కొండపాక, కుకునూరు పల్లి, మార్చి 25** కొండపాక మండల జర్నలిస్ట్ సంఘం నూతన పాలకమండలిని మంగళవారం దుద్దెడ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా చిలుముల వెంకటేష్(నమస్తే తెలంగాణ ), ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ శ్రీనివాస్ ( ఆంధ్ర ప్రభ ), ప్రధాన కార్యదర్శిగా దేవీ కిరణ్(వార్త ), కోశాధికారిగా కృష్ణారెడ్డి (తెలుగు ప్రభ ), సహాయ కార్యదర్శిగా సాగర్(ఎస్ ఎస్సి), సలహాదారుగా శ్రీహరి(ఈనాడు) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటేశ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. కుకునూరుపల్లి, కొండపాక మండలాల పరిధిలోని జర్నలిస్టుల సమస్యల సాధనకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసుంబ శ్రీనివాస్, సంపత్ కుమార్, నర్ర సాయి, నాగరాజు, బాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, భాస్కర్, యాదగిరి, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు




- ఏడుగురు అరెస్టు
- రూ. 8 వేల నగదు, 5 మొబైల్స్ స్వాధీనం

**సిద్దిపేట, మార్చి 26**

పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ ఘటన సిద్దిపేట టూ టౌన్ పరిధిలోని రంగీల దాబా సమీపంలో చోటు చేసుకుంది. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట పట్టణానికి చెందిన వరుకోలు పోచయ్య, సంకోజు యాదగిరి, కైసర్ అలీ, మహమ్మద్ షరీఫ్, బత్తు శ్రీను, మహమ్మద్ ఫరూక్, బస్వాపూర్ కు చెందిన ముత్యాల సంజీవ రెడ్డిలు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరం పై దాడి చేశారు. అక్కడ పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ. 8,564, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కాంగ్రెస్... ప్రజల విశ్వాసం
# కోల్పోయింది



- ఉమ్మడి మెదక్ జిల్లాతో వెంకట్రామిరెడ్డి ది విడదీయరాని అనుబంధం
- ఈ నెల 29 న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం
- సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలి
- మున్సిపల్ , సుడా మాజీ చైర్మన్లు రాజనర్సు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు పాల సాయిరాం
- సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం

**సిద్దిపేట, మార్చి 26**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కోల్పోయిందని మున్సిపల్ , సుడా మాజీ చైర్మన్లు కడవేరుగు రాజనర్సు, మారెడ్డి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మాజీ సభ్యులు పాల సాయిరాం లు విమర్శించారు. మంగళవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 29న బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలకు సుపరిచితుడు, ఉన్నత విద్యావంతుడైన వెంకట్రాంరెడ్డి కి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే మెదక్ పార్లమెంట్ స్థానంపై ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వందరోజుల కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన పై ప్రజల్లో చర్చ మొదలైందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరోపణతోనే కాలం వెళ్లదీస్తుందని ఎద్దేవా చేశారు. విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ అభ్యర్థి పరిచయ కార్యక్రమంతో పాటుగా, ఎమ్మెల్యే హరీష్ రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు మోహన్ లాల్, జాప శ్రీకాంత్ రెడ్డి, వజీర్, మెరుగు మహేష్,యాదగిరి,అజీజ్, రెబల్ రమేశ్, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మధు, ఎల్లారెడ్డి,సాయి గౌడ్, పాల్గొన్నారు.

## మెదక్ లో బీజేపీ
# గెలుపు ఖాయం

- ఓర్వలేకనే బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు
- బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేశ్
- సిద్దిపేట లో మీడియా సమావేశం

**సిద్దిపేట, మార్చి 26**



ఎవరెన్ని కుట్రలు చేసిన బీజేపీ గెలుపును ఆపలేరని, మెదక్ లో బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోడూరి నరేశ్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రఘునందన్ రావు కు వస్తున్న స్పందనను చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు బోగస్ అని తేలిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సామాన్యులను ఏనాడూ పట్టించుకోలేదని ఆరోపించారు. బీజేపీ పై ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మెదక్ లో రఘునందన్ రావు ను గెలిపించడం తో పాటు మూడో సారి ప్రధాని గా మోడీ ని గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ముత్యాల నాగరాజు, పట్టణ బీజేపీ కార్యదర్శి పిట్ల నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ లో
# సీటు ఇప్పిస్తానని మోసం

- నేరస్తునికి సంవత్సరం జైలు శిక్ష - సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్

**సిద్దిపేట, మార్చి 26**

మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తానని మోసగించిన వ్యక్తికి సిద్దిపేట కోర్టు రూ. వెయ్యి జరిమానా తో పాటు సంవత్సరం జైలు శిక్ష విధించింది. ఈ మేరకు మంగళవారం కేసు వివరాలను సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... చిన్నకోడూరు మండలంలోని పెద్దకోడూరు గ్రామానికి చెందిన బొల్లిపల్లి విజయ భాస్కర్ రెడ్డి, ధర్మారం రాజిరెడ్డి కూతురుకు మెడికల్ కాలేజీ లో సీటు ఇప్పిస్తానని నమ్మించి అతని వద్ద రూ. 2 లక్షలు తీసుకున్నాడు. మెడికల్ కౌన్సిల్ అనుమతి లేని కాలేజీలో కౌన్సెలింగ్ ఉందని నమ్మించి మోసాగించాడు. మోసపోయామని గ్రహించిన రాజిరెడ్డి, నిందితుడు భాస్కర్ రెడ్డి ని డబ్బులు అడగ్గా ఇవ్వలేదు. దీంతో బాధితుడు కోర్టులో కేసు వేశాడు. అప్పటి ఎస్ఐ వరప్రసాద్ కేసు నమోదు చేసుకొని పరిశోధన ప్రారంభించి నేరస్తున్ని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు నేరస్తునికి రూ. వెయ్యి జరిమానా, 1 సంవత్సరం జైలు శిక్ష విధించారని తెలిపారు. కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన అధికారులు, సిబ్బందిని సీపీ అనురాధ అభినందించారు.

## కంపోస్టు ఎరువును వాడాలి



- మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి
- రైతులకు మందపల్లి రిసోర్స్ పార్క్ లోని కంపోస్టు ఎరువు పంపిణీ

**సిద్దిపేట, మార్చి 26**

రైతులు పంట దిగుబడి పెంచుకునేందుకు కంపోస్టు ఎరువులు వాడాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అన్నారు. మంగళవారం మందపల్లి రిసోర్స్ పార్క్ లో తయారు చేసిన కంపోస్టు ఎరువు ను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కంపోస్టు ఎరువును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సయ్యద్ మక్సూద్ సలీమ్ అనే రైతుకు 4,060 కిలోల ఎరువును రూ. 40,600 లకు విక్రయించినట్టు తెలిపారు. కిలో కంపోస్టు ఎరువును రూ. పది కి విక్రయిస్తున్నట్టు తెలిపారు. అవసరమున్న రైతులు కంపోస్టు ఎరువు ను కొనుగోలు చేయచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ దిలీప్, రిసోర్స్ పార్క్ మెయింటైన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో
# రూ. రెండు లక్షల నగదు సీజ్



**నంగునూరు, మార్చి 26** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నంగునూరు మండలంలోని ముండ్రాయి, వెంకటాపూర్ రోడ్డు లో వాహనాల తనిఖీలో ఎలాంటి ఆధారాలులేకుండా తరలిస్తున్న రూ. 2,33,900 పట్టుకుని సీజ్ చేసినట్లు ఎంపీడీవో హరిప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి రెడ్డి, కానిస్టేబుల్స్ పర్శరాములు, రాజులు తెలిపారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన రేసు బాలమల్లు తన కారులో రూ. 2,33,900 ఎలాంటి ఆధారాలు లేకుండా మాచాపుర్ కు తీసుకొని వెళుతున్నారన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని డబ్బులను సీజ్ చేసినట్లు తెలిపారు. అట్టి డబ్బును కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డిపాజిట్ చేస్తామన్నారు. సదరు వ్యక్తి కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో ఉన్న అధికారులకు ఆధారాలు చూపించి డబ్బులు రిలీజ్ చేయించుకోవచ్చని అధికారులు తెలిపారు.

# అభిమానులను కట్టిపడేసిన ఆర్సీబీ పంజాబ్ మ్యాచ్..

**బెంగళూరు:** ఐపీఎల్‌లో ఆర్‌సీబీ పాయింట్ల ఖాతా తెరిచింది. సోమవారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 4 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. పంజాబ్ నిర్దేశించిన 177 పరుగుల లక్ష్యఛేదనలో బెంగళూరు 19.2 ఓవర్లలో 178/6 స్కోరు చేసింది. కోహ్లీ(49 బంతుల్లో 77, 11ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు ఆఖర్లో కార్తీక్(10 బంతుల్లో 28 నాటౌట్, 3ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కారు. రబాడ, బ్రార్ రెండేసి వికెట్లు తీశారు. తొలుత కెప్టెన్ ధవన్(45), జితేశ్‌శర్మ(27) 20 ఓవర్లలో 176/6 స్కోరు చేసింది. సిరాజ్, మ్యాక్స్‌వెల్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నారు. కోహ్లీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.కోహ్లీ, కార్తీక్ కేక!ఛేదనను ఆర్‌సీబీ ధాటిగా ఆరంభించింది. కరన్ వేసిన ఇన్నింగ్స్ రెండో బంతికే కోహ్లీ ఇచ్చిన క్యాచ్‌ను బెయిర్‌స్టో జారవిడిచాడు. ఇందుకు పంజాబ్ భారీ మూల్యం చెల్లించుకుంది. ఆరంభంలోనే ఔట్ అయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డ ఛేజ్ మాస్టర్ చిన్నస్వామిని బౌండరీలతో ఊపేశాడు. తొలి ఓవర్‌లోనే నాలుగు ఫోర్లు బాదిన విరాట్.. అర్ష్‌దీప్ వేసిన 4వ ఓవర్లో మూడు బౌండరీలు రాబట్టాడు. డుప్లెసిస్ (3), కామెరూన్ గ్రీన్ (3)లు నిరాశపరిచినా రన్ మెషీన్ మాత్రం పరుగుల వేటను ఆపలేదు. రజత్ పాటిదార్ (18)తో కలిసి మూడో వికెట్‌కు 43 పరుగులు జోడించాడు. కోహ్లీ 35 పరుగుల వద్ద ఉండగా మరోసారి లైఫ్ లభించింది. కరన్ వేసిన 6వ ఓవర్లో రాహుల్ చాహర్ మిడ్ వికెట్ వద్ద క్యాచ్ మిస్ చేశాడు. రబాడ పదో ఓవర్లో మూడో బంతికి సింగిల్ తీయడంతో 31 బంతుల్లోనే కోహ్లీ అర్ధ సెంచరీ పూర్తయింది. లక్ష్యం దిశగా సాగుతున్న ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌ను హర్‌ప్రీత్ బ్రర్ ఓ కుదుపు కుదిపాడు. వరుస ఓవర్లలో అతడు పాటిదార్, మ్యాక్స్‌వెల్ (3)లను బౌల్డ్ చేశాడు. ఆఖరి ఐదు ఓవర్లలో ఆర్‌సీబీ విజయానికి 59 పరుగులు అవసరమయ్యాయి. హర్షల్ పటేల్ వేసిన



16వ ఓవర్లో కోహ్లీ రెండు ఫోర్లు కొట్టినా ఆఖరి బంతికి భారీ షాట్ ఆడబోయి బ్రార్ అద్భుతమైన లో క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. ఆఖర్లో పంజాబ్ బౌలర్లను కార్తీక్ ఉతికి ఆరేస్తూ కండ్లు చెదిరే బౌండరీలతో ఆర్‌సీబీకి అద్భుత విజయాన్ని కట్టబెట్టాడు.

# ఏఐ నిపుణులకు పెరిగిన డిమాండ్

## : భారీ ప్యాకేజ్ ఆఫర్ చేస్తున్న మెటా

భవిష్యత్ టెక్నాలజీ ఏఐదేనని పలువురు నిపుణులు అంచనా వేస్తుండటంతో పాటు ఏఐ నిపుణులకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. జాబ్ మార్కెట్‌పై ఏఐ పెను ప్రభావం చూపుతోంది. ఏఐతో కొలువుల కోత తప్పదనే ఆందోళన రేకెత్తుతుండగా, న్యూ టెక్నాలజీపై పట్టు ఉన్న ప్రొఫెషనల్స్‌కు భారీ వేతన ప్యాకేజ్‌లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.మెటా వంటి దిగ్గజ టెక్ కంపెనీలు ఏఐ నైపుణ్యాలున్న టెకీలకు ఆకర్షణీయ జాబ్ ఆఫర్లు అందిస్తున్నాయి. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తన ప్రత్యర్ధి గూగుల్ నుంచి ఏఐ రీసెర్చర్లను రిక్రూట్ చేసుకునేందుకు కసరత్తు సాగిస్తున్నారని లేటెస్ట్ రిపోర్ట్ వెల్లడించింది. గూగుల్ డీప్‌మైండ్‌కు చెందిన రీసెర్చర్లను రిక్రూట్ చేసుకునేందుకు జుకర్‌బర్గ్ నేరుగా వారికి వ్యక్తిగతంగా మెసేజ్ చేశారని ఈ రిపోర్ట్ తెలిపింది.ఈ వ్యవహారానికి సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఈ వివరాలు వెల్లడించారని పేర్కొంది. మెటాకు ఏఐ ఎంతటి ప్రాధాన్యత ఇస్తుందో ఈమెయిల్‌లో జుకర్‌బర్గ్ వారికి వివరించారని తెలిపింది. మెటాతో వారి అనుబంధం అవసరమని జుకర్‌బర్గ్ ఏఐ రీసెర్చర్లతో పేర్కొన్నారని సమాచారం. ఇంటర్వ్యూలు నిర్వహించకుండానే ఆయా అభ్యర్ధులకు మెటా జాబ్ ఆఫర్లు అందిస్తోందని చెబుతున్నారు. వేతన సంప్రదింపులపై పట్టువిడుపులు



ప్రదర్శిస్తూ ఏఐ రీసెర్చర్లకు అధిక వేతనాలను ఆఫర్ చేస్తోంది.

# గ్లోబల్ కదలికలే దిక్సూచి..

## దేశీయ స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేయనున్న అంతర్జాతీయ పరిణామాలు

**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్లను ఈ వారం అంతర్జాతీయ పరిణామాలు ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. విదేశీ సంస్థాగత మదుపరుల (ఎఫ్ఐఐ) కదలికలూ కీలకమేనని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక గురువారం మార్చి నెలకుగాను ఎఫ్అండ్‌వో డెరివేటివ్‌ల గడువు ముగ ుస్తుండటంతో ఇన్వెస్టర్లు షేర్ల క్రయవిక్రయాలపై గట్టిగానే దృష్టి పెడుతారని, దీంతో ఒడుదొడుకులు తప్పవన్న రీతిలో బదులిస్తున్నారు. కాగా, సోమవారం హెూలీ కారణంగా మూత బడ్డ స్టాక్ మార్కెట్లు.. శుక్రవారం గుడ్‌ఫ్రైడే వల్ల సెలవు తీసుకోనున్నాయి. దీంతో ఈ వారం మొత్తంగా మూడు రోజులే ట్రేడింగ్ జరుగనున్నది. మరోవైపు ఈ వారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) కూడా ముగుస్తుండటంతో సూచీలు లాభన ష్టాల మధ్య ఊగిసలాటకు గురవుతాయన్న అభిప్రా యాన్నే స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రిసెర్చ్ విభాగం అధిపతి సంతోష్ మీనా వ్యక్తం చేశారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కూడా భారతీయ స్టాక్ మార్కెట్లను శాసించగలదన్న అంచనా లున్నాయి. ఇప్పటికే రూపీ విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా 48



పైసలు పతనమై 83.61 వద్దకు దిగజారింది. ఇదిలావుంటే అమెరికా, ఆసియా, ఐరోపా మార్కెట్ల తీరుతెన్నులనూ దేశీయ మదుపరులు దగ్గరగా గమ నిస్తూ నిర్ణయాలు తీసుకుంటారని మెజారిటీ విశ్లేషకులు చెప్తున్నారు.

గత వారం బాంబే స్టాక్ ఎక్స్‌ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 188.51 పాయింట్లు లేదా 0.25 శాతం పెరిగి 72,831.94 వద్ద ముగియగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 73.4 పాయింట్లు లేదా 0.33 శాతం అందుకుని 22,096.75 వద్ద నిలిచింది.

రూ.38,000 కోట్లు..ఈ నెలలో ఇప్పటిదాకా దేశీయ ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చిన విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరుల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు రూ.38,000 కోట్లపైనేనని తేలింది. ఈ ఏడాది జనవరిలో భారీ ఎత్తున రూ.25,743 కోట్ల పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్‌పీఐలు వెనక్కి తీసుకున్నారు. అయితే ఫిబ్రవరిలో రూ.1,539 కోట్ల పెట్టుబడులను తెచ్చారు. ఈ క్రమంలో ఈ మార్చిలో 38,097 కోట్ల పెట్టుబడులను పట్టుకొచ్చారు. దీంతో ఈ ఏడాదిలో ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.13,893 కోట్లుగా ఉన్నాయి. మరోవైపు రుణ మార్కెట్లలోకి వచ్చిన పెట్టుబడులు రూ.55,480 కోట్లుగా ఉన్నాయి.

ఈ నెలలో వచ్చినవే రూ.13,223 కోట్లు.టీసీఎస్, ఇన్ఫీ షేర్లు విలవిలదేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ షేర్లు గత వారం భారీ నష్టాలనే చవిచూశాయి. సెనెక్స్ టాప్-10 సంస్థల్లో అత్యధికంగా మార్కెట్ విలువను కోల్పోయింది ఈ రెండు కంపెనీలే. మొత్తం ఈ 10 సంస్థల్లో ఐదింటి మార్కెట్ విలువ గత వారం రూ.1,97,958.56 కోట్లు హరించుకుపోయింది. ఇందులో టీసీఎస్‌దే గరిష్ఠంగా రూ.1,10,134.58 కోట్లుగా ఉన్నది. ఇక ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ రూ.52,291.05 కోట్లు ఆవిరైపోయింది. ఇక టాప్-10 కంపెనీల్లో రిలయన్స్, ఎస్బీఐ, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్,

ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలు వలు పెరిగాయి. రూ.90,735.11 కోట్లు ఎగిసింది. టీసీఎస్, ఇన్ఫోసిస్‌తోపాటు హిందుస్థాన్ యునీలివర్, ఎల్ఐసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంస్థల మార్కెట్ విలువ తగ్గింది.సెన్సెక్స్ టాప్-10 సంస్థల మార్కెట్ విలువ (రూ.కోట్లలో)

# గ్రౌండ్ నుంచే భార్యాపిల్లలతో ఫోన్‌లో మాట్లాడిన విరాట్ కోహ్లీ.. వీడియో



**బెంగుళూరు:** ఐపీఎల్‌లో సోమవారం పంజాబ్ కింగ్స్ లెవన్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగుళూరు జట్టు థ్రిల్లింగ్ విజయం సాధించిన విషయం తెలిసిందే. చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ ము గిసిన వెంటనే.. బెంగుళూరు బ్యాటర్ విరాట్ కోహ్లీ తన ఫ్యామిలీతో వీడియో కాల్ మాటా ్లడారు. గ్రౌండ్ నుంచి ఫోన్ చేసిన అతను.. భార్య అనుష్కా, కూతురు, కుమారుడు అకాయ్‌తో అతను ఫోన్‌లో సంభాషించాడు. చాలా సరదాగా నవ్వుతూ తన పిల్లలతో ఫోన్‌లో మాట్లాడారు. ఫోన్‌లోనే ఫ్లయింగ్ కిస్సులు కూడా కోహ్లీ ఇచ్చాడు. కుమారుడు అకాయ్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.పంజాబ్‌తో మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును కోహ్లీ సొంతం చేసుకున్నాడు. 49 బంతుల్లో అతను 77 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో దినేశ్ కార్తీక్ ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

విరాట్ కోహ్లీ భార్య అనుష్కా శర్మ ప్రస్తుతం లండన్‌లో ఉన్నది. గడిచిన రెండు నెలల పాటు కోహ్లీ కూడా తన భార్యతోనే లండన్‌లో ఉన్న విషయం తెలిసిందే. కుమారుడికి జన్మనిచ్చిన నేపథ్యంలో వాళ్లు అక్కడ ఉన్నారు. అయితే ఐపీఎల్ కోసం కోహ్లీ ఇండియాకు రాగా, అతని ఫ్యామిలీ మాత్రం లండన్‌లోనే ఉన్నది.

# 32 ఏండ్ల తర్వాత.. 5 టెస్టులతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ



**న్యూఢిల్లీ :** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే టెస్టు సమరం బోర్డర్ %--% గవాస్కర్ ట్రోఫీలో ఇక నుంచి ఐదు మ్యాచ్‌లు జరుగనున్నాయి. 4 టెస్టులు ఉండే ఈ సిరీస్‌లో ఇక నుంచి 5 మ్యాచ్‌లు ఉంటాయి. ఈ ఏడాది నవంబర్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) సోమవారం ఈ ప్రకటన చేసింది. ఇరు జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ జరుగనుండటం 32 ఏండ్ల తర్వాత (1991-92లో ఆఖరిసారి) ఇదే ప్రథమం.

# హార్దిక్ అతి..! రోహిత్ ఫ్యాన్స్ ఆగ్రహం



**ముంబై:** ఐదు సార్లు ఐపీఎల్ టైటిల్ నెగ్గిన నాయకుడు, రెండు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన జట్టులోని సభ్యుడు, టీమ్ఇండియాను రెండు సార్లు ఐసీసీ టోర్నీల్లో ఫైనల్‌కు చేర్చిన సారథి, గడిచిన 10-12 ఏండ్లుగా భారత జట్టు బ్యాటింగ్ బాధ్యతలు మోస్తున్న రోహిత్ శర్మ ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సాధారణ ఆటగాడు అయిపోయాడు. తాజా ఐపీఎల్ సీజన్‌కు కొద్దిరోజుల ముందు ముంబై.. హిట్‌మ్యాన్‌ను సారథిగా తప్పించి గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా ఉన్న హార్దిక్‌ను అరువు తెచ్చుకుని అతడికి పగ్గాలు అప్పజెప్పింది. ఈ విషయమై ఇప్పటికే అగ్గిమీద గుగ్గిలంలా మండుతున్న రోహిత్ ఫ్యాన్స్.. ఆదివారం నాటి మ్యాచ్‌లో రోహిత్‌ను హార్దిక్ ట్రీట్ చేసిన విధానంపై మండిపడుతున్నారు. సాధారణంగా స్లిప్స్, థర్టీ యార్డ్ సర్కిల్ లోపల ఫీల్డింగ్ చేసే రోహిత్‌ను పాండ్యా బౌండరీ లైన్‌ను చూపిస్తూ త్వరగా వెళ్లమని హుకుం జారీ చేశాడు. నాన్ స్ట్రయికర్ ఎండ్ నుంచి రోహిత్‌ను అటు వెళ్లు.. ఇటు వెళ్లు అని ఆదేశాలివ్వడం కోపం తెప్పించింది. సోమవారమంతా ఎక్స్ (ట్విటర్) లో సైతం ఛప్రి హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఓ కుక్క ఫీల్డ్‌లోకి రాగా అక్కడున్న ప్రేక్షకులు దానిని చూస్తూ 'హార్దిక్.. హార్దిక్' అని అరిచారు.

# లంకదే తొలి టెస్టు..

## బంగ్లాపై 328 రన్స్ తేడాతో గ్రాండ్ విక్టరీ



**సిల్‌హెట్:** బంగ్లాదేశ్ స్వదేశంలో జరుగుతున్న రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా సోమవారం ముగిసిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ చిత్తుగా ఓడింది. రెండో ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీ ఛేదనలో బరిలోకి దిగిన బంగ్లా.. 182 పరుగులకే కుప్పకూలి ఘోర పరాభవాన్ని మూటగట్టుకోగా.. లంకేయులు 328 రన్స్ తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టారు.తొలి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన లంక పేసర్ కసున్ రజిత రెండో ఇన్నింగ్స్‌లో ఫైఫర్ (5/56) తో రాణించి బంగ్లా ఓటమిని శాసించాడు. అతడికి తోడు విశ్వ ఫెర్నాండో (3/36), లాహిరు కుమార (2/39) రాణించడంతో లంకకు భారీ విజయం దక్కింది. బంగ్లా బ్యాటర్లలో మోమినుల్ హక్ (87) టాప్ స్కోరర్.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..


## 361 పాయింట్ల పతనమైన సెన్సెక్స్..




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగ ళవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతి కూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,396.97 పాయి ంట్ల వద్ద నష్టాల్లో మొద ులైంది. ఏ దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. పొద్ద ంతా ఒడిదొడుకులను ఎదు ర్కొన్నాయి. ఇ ంట్రాడేలో 72,705.29 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 72,363.03 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది.

# నందమూరి వారసుడు మోక్షజ్ఞ వచ్చేస్తున్నాడు.. దర్శకుడు ఎవరంటే..?

ఇప్పుడు కాదు మూడు నాలుగేళ్లుగా నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా వేచి చూస్తున్నారు. ఎప్పుడెప్పుడు జూనియర్ బాలయ్య వస్తాడా.. రికార్డుల మోత మోగిస్తాడా అని వేచి చూస్తున్నారు వాళ్లు. కానీ మోక్షు మాత్రం రావట్లేదు. బాలయ్య కూడా జూనియర్ బాలయ్య ఎంట్రీ గురించి కచ్చితమైన సమాచారం ఇవ్వట్లేదు. దాంతో నందమూరి అభిమానులు కూడా విసుగు వచ్చి వారసుడి ఎంట్రీ గురించి ఆరా తీయడం మానేసారు. కానీ పరిస్థితులు చూస్తుంటే టైమ్ వచ్చినట్లే అనిపిస్తుంది. నందమూరి ఫ్యామిలీ నుంచి కొత్త హీరో రాకకు సమయం ఆసన్నమైనట్లే అనిపిస్తుంది. దానికి ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ముఖ్యంగా నందమూరి కుటుంబం అంటేనే మాస్.. మరి వారసుడు వచ్చినపుడు దానికి తగ్గ కథ కూడా దొరకాలి కదా.. అందుకే ఈ వెయిటింగ్ అంటున్నారు బాలయ్య. 20 ఏళ్లుగా నందమూరి ఫ్యామిలీ నుంచి వారసులు రాలేదు.



కళ్యాణ్ రామ్ వచ్చి కూడా 20 ఏళ్లు అవుతుంది. అన్ని కుటుంబాల నుంచి వారసులు తక్కువ వయసులోనే ఎంట్రీ ఇచ్చారు. అక్కినేని కుటుంబం నుంచి అఖిల్ 20 ఏళ్లకు వస్తే..రాంచరణ్ కూడా అప్పట్లో 22 ఏళ్లకే వచ్చేసాడు.. బన్నీ అయితే మరీ 18 ఏళ్లకే వచ్చేసాడు.. నాగచైతన్య 22 కు వచ్చాడు. జూనియర్ ఎన్టీఆర్ అయితే 17 ఏళ్లకే హీరో అయిపోయాడు. ఇప్పుడు మోక్షజ్ఞ వయసు 26 వచ్చేసింది.. అయినా కూడా ఇప్పటికీ సినిమాల్లోకి రాలేదు. అందుకే చాలా ఏళ్లుగా మోక్షు సినిమాల్లోకి వస్తాడా రాడా అనే చర్చ అయితే నడుస్తుంది. ఇప్పట్లో మా వాడు రాడు అంటూ బాలయ్య కూడా క్లారిటీ ఇచ్చాడు. కానీ ఇప్పుడు అదే బాలయ్య తన వారసుడు సిద్ధం అవుతున్నాడని చెప్పాడు.

కథ కూడా సిద్దం అవుతుంది. యాక్టింగ్ స్కూల్‌లో కూడా జాయిన్ అయ్యాడు మోక్షజ్ఞ. అనిల్ రావిపూడి, క్రిష్‌లలో ఎవరో ఒకరు మోక్షు మొదటి సినిమాను తెరకెక్కించే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది. మరోవైపు బాలయ్యే స్వయంగా ఆదిత్య 999తో కొడుకును లాంఛ్ చేయాలనే ప్రయత్నాలు కూడా చేస్తున్నాడు.



# వెంకటేశ్ స్టిల్స్ నా పుస్తకంలో అతికించేవాడిని: సిద్దు జొన్నలగడ్డ



టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ త్వరలోనే టిల్లు 2 పక్కా వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. నరుడా డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ మార్చి 29న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో సిద్దు అండ్ టీం ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది.

ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు సిద్దు. నేను వెంకటేశ్ చాలా పెద్ద అభిమానిని. చిన్నతనం నుంచి నాపై ఆయన ప్రభావం చాలా ఉంటుంది. తెలుగులో వెస్టర్న్ స్టైల్ క్లాతింగ్‌ను పరిచయం చేసిన హీరోల్లో టాప్‌లో ఉంటారు. తొలిసారి నేను వెంకీమామను కలిసినప్పుడు సార్ మీ ఫొటోలన్నింటిని కట్ చేసి నా పుస్తకంలో అతికించేవాడినని చెప్పాను. ఆయన స్టైల్‌కు నేను మ్యాచ్ అవ్వలేను. ఆయనంటే యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కు చాలా ఇష్టమంటూ చెప్పుకొచ్చాడు.


టిల్లు 2 నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫన్ ట్రాక్ వీడియో, టికెటే కొనకుండా, రాధికా రాధికా, పాటలు నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. టిల్లన్న మ్యాడ్ పార్టీ షురూ అవుతుందంటూ ఇటీవలే అనుపమపరమేశ్వరన్ కొత్త పోస్టర్ షేర్ చేయగా.. డైరెక్టర్ మల్లిక్ రామ్ అందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. పోయినసారి కన్నా
ఈ సారి గట్టిగా తగిలేటట్టు ఉంది దెబ్బ టిల్లన్నకు.. మీ దగ్గరలోని థియేటర్లలో సందడి చేయబోతున్నాడంటూ.. ట్వీట్ చేశాడు. సిద్దు, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీ రైడ్ సీన్‌తో షురూ అయిన గ్లింప్స్‌లో నల్లమల ఫారెస్ట్.. నల్లచీర..ఏ ఫిలిం బై రాధిక.. ఏవో పాత జ్ఞాపకాలు నావి.. పాతయేగానీ తీపియైతే కావు.. అంటూ సిద్దు డైలాగ్స్ చెబుతూ అందరినీ ఇంప్రెస్ చేస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ నిర్మిస్తోన్న ఈ మూవీకి రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, ప్రణీత్ రెడ్డి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 20 ఏండ్లు పూర్తి చేసుకున్న 'వెంకీ'.. శ్రీను వైట్ల స్పెషల్ పోస్ట్

టాలీవుడ్ హీరో మాస్‌రాజా రవితేజ సినిమాలలో 'వెంకీ' ఎంత పెద్ద క్లాసిక్ హిట్ అయ్యిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం 2004 మార్చి 26న విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఇక ఈ మూవీ ఇప్పటికీ యూత్?ను ఆకట్టుకుని నెట్టింట మీమ్స్ రూపంలో ట్రెండ్ అవుతూనే ఉంటుంది. అయితే ఈ సినిమా నేటికి విడుదలై 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మూవీని గుర్తు చేసుకుంటూ చిత్ర దర్శకుడు శ్రీను వైట్ల ఒక స్పెషల్ పోస్ట్ పెట్టాడు."వెంకీ సినిమా నా హృదయానికి ఎంతో దగ్గరైన చిత్రం.. ఈ మూవీ విడుదలై నేటికి 20 ఏండ్లు అవుతోంది.. ఎప్పటికీ మర్చిపోలేని అనుభూతుల్ని మిగిల్చింది. ఎన్నో క్రేజీ మూమెంట్స్ ఉన్నాయ్.. రవితేజ అయితే తన కారెక్టర్లో అద్భుతంగా నటించేశాడు.. దేవీ శ్రీ ప్రసాద్, స్నేహా, అశుతోష్ రానా, గజాలా (బ్రహ్మానందం), గోపీమోహన్, కోన వెంకట్ ఇలా అందరికీ థాంక్స్. మరీ ముఖ్యంగా మా నిర్మాత అట్లూరి పూర్ణ చంద్రారావు గారికి థాంక్స్. కేవలం రిలీజ్ అయినప్పుడు మాత్రమే కాదు.. రీ రిలీజ్ అయినప్పుడు కూడా నాకు ఎంతో ఆనందం వేసింది.. ఆడియెన్స్, మీమర్స్‌కి ఎప్పటికీ థాంక్స్ చెప్పుకుంటూనే ఉంటాను అంటూ శ్రీను వైట్ల రాసుకోచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సామజిక వేదికల్లో వైరల్ అవుతుంది.



# నెటిజన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన ఆదాశర్మ



బాలీవుడ్ నటి ఆదాశర్మ ఓ నెటిజన్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. గతేడాది ఆదాశర్మ నటించిన సూపర్ హిట్ చిత్రం ది కేరళ స్టోరీ. ఈ సినిమాపై విడుదలైన అనంతరం విపరీతమైన ట్రోలింగ్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ చిత్రం ముస్లింలను టార్గెట్ చేస్తూ వారే విలన్లు అంటూ ఉండడంతో ఇది ఇక ప్రోపగండ మూవీ అని అసలైన కేరళ స్టోరీ కాదని నెటిజన్లు తిప్పికోట్టారు. అయితే రంజాన్ మాసం సందర్భంగా తాజాగా ఓ ఇఫ్తార్ పార్టీకి హాజరయ్యింది ఆదాశర్మ. తాజాగా ఈ వీడియో సోషల్ మీడియా వైరల్‌గా మారడంతో
ఓ నెటిజన్ ఆదాశర్మను విమర్శిస్తూ పోస్టు పెట్టాడు.నార్మల్ రోజులలో ముస్లింలను విలన్లుగా చిత్రికరిస్తూ వారిపై ద్వేషపూరిత సినిమాలు చేస్తుంది. అదే ఈవెన్ డేస్‌లో ముస్లింలు గొప్పవారు.. ఎందుకంటే నన్ను బిర్యానీ కోసం ఇన్‌వైట్ చేశారు. ఈమె ఎంత మోసం చేస్తుంది జనాలను అంటూ పోస్టు పెట్టాడు. దీనికి కౌంటర్‌గా ఆదాశర్మ డియర్ సర్.. ఏ రోజు అయిన సరే ఉగ్రవాదులు అనే వాళ్లు విలన్లు. ముస్లింలు కాదు అంటూ స్ట్రాంగ్ రిప్లయ్ ఇచ్చింది.


# లైన్ క్లియర్.. మళ్లీ ఒక్కటైన నవాజుద్దీన్-ఆలియా దంపతులు



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ . ప్రొఫెషనల్‌గా సక్సెస్‌ఫుల్ ట్రాక్‌లో వెళ్తున్న ఈ నటుడు వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాడని తెలిసిందే. చాలా కాలంగా తన సతీమణి ఆలియాతో రిలేషన్‌షిప్‌కు దూరమయ్యాడు. ఈ ఇద్దరూ వేర్వేరుగా ఉంటుండగా.. ఆలియా తన భర్త నవాజుద్దీన్‌పై చాలా కేసులు కూడా వేసింది. అయితే తాజా అప్‌డేట్ ప్రకారం నవాజుద్దీన్-ఆలియా దంపతులు మళ్లీ ఒక్కటయ్యారు. ముంబై మీడియా సర్కిల్స్‌లో రౌండప్ చేస్తున్న కథనాల ప్రకారం ఆలియా తన పిల్లలతో కలిసి భర్త నవాజుద్దీన్ సిద్దిఖీ దగ్గరకు తిరిగి వచ్చేసింది. అంతేకాదు నవాజుద్దీన్-ఆలియా తమ ఫ్యామిలీ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ కూడా చేసుకుంటున్నారు. ఈ ఇద్దరూ తమ సమస్యలపై రాజీకి వచ్చినట్టు తెలుస్తోంది. ముంబై నడిఒడ్డున రూ.50 కోట్ల విలువైన బంగ్లాను నిర్మించుకొని వార్తల్లో నిలిచాడు నవాజుద్దీన్ సిద్దిఖీ. ఈ స్టార్ యాక్టర్ చివరగా వెంకటేశ్ టైటిల్ రోల్‌లో నటించిన సైంధవ్‌లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించాడు. నవాజుద్దీన్ సిద్దిఖీ 108 సినిమాతోపాటు మరో మూడు నటిస్తున్నాడు.

# గోవాలో చిల్ అవుతున్న 'దేవర' టీమ్.. సెట్స్‌లోకి మళ్లీ జాయిన్ అయిన జాన్వీ

బాలీవుడ్ హీరోయిన్ జాన్వీకపూర్ టాలీవుడ్‌లో గ్యాప్ లేకుండా షూటింగ్‌లో పాల్గోటుంది. ఇప్పటికే ఈ భామ తెలుగులో దేవర సినిమాతో పాటు.. ఆర్‌సీ 16 సైన్ చేసిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా ఆర్‌సీ16 పూజ కార్యక్రమలు జరుపుకోగా త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. అయితే ఈ సినిమా ఓపెనింగ్ కారణంగా హైదరాబాద్ వచ్చిన జాన్వీ మళ్లీ దేవర షూటింగ్‌లో పాల్గొనడానికి గోవా వెళ్లింది.దేవర సినిమాకు సంబంధించి ఇటీవల కొత్త షెడ్యూల్ గోవాలో ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇప్పటికే చిత్ర హీరో ఎన్టీఆర్‌తో పాటు చిత్రయూనిట్ అంతా గోవా వెళ్లారు. అయితే తాజాగా జాన్వీ కూడా షూటింగ్‌లో జాయిన్ అవ్వడానికి గోవా వెళ్లింది. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో తెలుపుతూ.. మరోసారి తంగం రోల్ చేసేందుకు ఇక వేచి ఉండలేను అంటూ రాసుకోచ్చింది.'ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్ బస్టర్ తరువాత జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న చిత్రం 'దేవర' కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ మరాఠీ భామ శృతి మరాటే కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 10న విడుదల చేయనున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com